**202**

**III**

Total No. of Questions – 16

Total No. of Printed Pages – 4

Regd. No.

---

**Part - II**

**TELUGU, Paper – II**

**(Second Language)**

---

*Time : 3 Hours ]* *[ Max. Marks : 100*

**సూచన :** (1) క్రింది ప్రశ్న పత్రం ప్రకారం వరుస క్రమంలో సమాధానాలు వ్రాయండి.

(2) ఒక మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో వ్రాయాలి.

I. ఈ క్రింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను వ్రాయండి. 1 × 8 = 8

(1) ఏమో నా హృదయంబు నిన్నుఁగని యిట్లే చావ మందానమై
భీమా సన్నిధి మీబ్బు చున్నయది నీ బాహా ప్రతాపంబుని
స్సీమం బే నొక కొంతసే పిచట నుజ్జృంభించి రాజేయుమా
నా మీద న్నిగుడింపుమా నిశిత నానా క్రూర నారాచముల్.

(2) శ్రీ లాలిత్యము నిత్య శుద్ధియు గుణోత్సేకంబునుం గల్గి యు
ద్వేల స్ఫూర్తిఁ దీలిర్చు తండ్రియును నీ భ్ధింజంద్రుడై తోచినన్
బోలుంగాక భవా దృశుండి తరుడై పుణ్యంబులం బాసినన్
సాల గ్రామీఖనిం జనించునె కదా జాత్యల్ప పాషాణముల్

II. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం రాయండి. 1 × 6 = 6

(1) నిగమ శర్మకు హితవు చెప్పడానికి అక్క ఎలా సన్నిద్ధమైంది ?

(2) నగర జీవితాన్ని గురించి వర్షానికి గల అవగాహనను వివరించండి.

III. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం రాయండి. 1 × 6 = 6

(1) గోలకొండ పట్టణంలో వర్తక వాణిజ్య విశేషాలు తెలపండి.

(2) చార్లీ చాప్లిన్ వ్యక్తిత్వాన్ని ఈ పాఠ్యాంశం ఆధారంగా విశదీకరించండి.

IV. ఈ క్రింది వానిలో రెండు ప్రశ్నలకు 15 పంక్తులలో సమాధానం వ్రాయండి. $2 \times 4 = 8$

(1) కొమరయ్య పాత్ర స్వభావాన్ని వివరించండి.

(2) రైతు ఆర్థిక పరిస్థితులను పేర్కొనండి.

(3) 'ఎక్కడి గొంగళి అక్కడనే' నాటికలో అవినీతి తీరు తెన్నులను రచయిత ఎలా వివరించాడు ?

(4) 'పై పంట' నాటిక నామసార్థక్య మెట్టిది ?

V. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. $2 \times 3 = 6$

(1) నను మెచ్చించెదవే నపుడు నిన్ను సెబాసందున్.

(2) సర్వగుణ హీనుడవౌట యెఱుంగ దమ్ముడా !

(3) ఏమిటి కింతవంత తరళేక్షణ.

(4) రాత్రికి వచ్చిన చుట్టంలా తిష్టవేస్తుంది తీరిగ్గా.

VI. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. $2 \times 3 = 6$

(1) చిలకా గోరింకవోలె హాయిగా ఉండవచ్చు.

(2) ఎంత మోసమాయె కొమరయ్య.

(3) ఊరుకోకపోతే ఉరెట్టుకోమను.

(4) వెరీగుడ్, నిజాయితీ అంటే అట్లా ఉండాలి.

VII. ఈ క్రింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. $2 \times 2 = 4$

(1) అర్జునుని బాణపు దెబ్బకు నేల కూలిన వరాహ వర్ణన ఎట్టిది ?

(2) కృష్ణుడు అమరావతికి ఎందుకు వెళ్ళాడు ?

(3) నగరంలో కురవాలని వర్షానికి ఎందుకు ఇష్టం ?

(4) బాల జీతగాని వేష దారణను గురించి వ్రాయండి.

VIII. ఈ క్రింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. $2 \times 2 = 4$

(1) గోలకొండ పట్టణంలో నీటి సరఫరా వ్యవస్థ ఎలా ఉండేది ?

(2) ఎద్దుకు యజమాని తండ్రికి గల స్నేహం తెలపండి.

(3) ఉడుంపట్టు పద బంధాన్ని వర్ణించండి.

(4) 'ది కిడ్' సినిమా గురించి రాయండి.

IX. ఈ క్రింది ప్రశ్నలన్నింటికి ఒక వాక్యంలో సమాధానాలు వ్రాయండి. $6 \times 1 = 6$

(1) పురారి అనగా ఎవరు ?

(2) నిగమ శర్మ తండ్రి పేరేమిటి ?

(3) ఇంద్రుని పురము ఏది ?

(4) బాపూజీ పట్ల ప్రజలకు ఏమి ఉండాలి ?

(5) తెలంగాణా కావ్యం [illegible] ?

(6) బాలజీతగాడు ధరించిన అంగి ఎలాంటిది ?

X. ఈ క్రింది ప్రశ్నలన్నింటికి ఒక వాక్యంలో సమాధానాలు వ్రాయండి. $6 \times 1 = 6$

(1) ఒక హోను విలువ ఎంత ?

(2) హేతువాద ఉద్యమాన్ని నడిపినది ఎవరు ?

(3) విశ్వం పూర్తి పేరేమిటి ?

(4) బ్రహ్మ దేవునికి మొదట ఎన్ని తలలు ఉండేవి ?

(5) ఒడి బియ్యం ఆచారం దేనికి ప్రతీతి ?

(6) హిట్లర్ చర్యలను నిరసిస్తూ చార్లీ చాప్లిన్ తీసిన సినిమా ఏది ?

XI. ఈ క్రింది వానిలో ఒక దానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. $1 \times 6 = 6$

(1) ఉత్పలమాల

(2) చంపకమాల

(3) ఆటవెలది

XII. ఈ క్రింది ప్రశ్నలన్నింటికి ఒక వాక్యంలో సమాధానాలు వ్రాయండి. $6 \times 1 = 6$

(1) యతి అనగానేమి ?

(2) కంద పద్యంలో బేసి స్థానంలో ఏ గణం ఉండరాదు ?

(3) గురువును ఏ గుర్తుతో గుర్తిస్తారు ?

(4) సీస పద్యానికి అనుబంధంగా ఏయే పద్యాలు ఉండాలి ?

(5) మత్తేభం పద్యంలోని గణాలు ఏవి ?

(6) తేటగీతి పద్యంలో ఏయే గణాలు ఉంటాయి ?

XIII. ఈ క్రింది వానిలో ఒక దానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. 1 × 6 = 6

(1) రూపకాలంకారం (2) స్వభావోక్తి అలంకారం (3) వృత్త్యానుప్రాస అలంకారం

XIV. ఈ క్రింది ప్రశ్నలన్నింటికి ఒక వాక్యంలో సమాధానాలు వ్రాయండి. 6 × 1 = 6

(1) అలంకారాలు ఎన్ని రకములు ?

(2) ఉపమేయం అంటే ఏమిటి ?

(3) మా పొలంలో బంగారం పండింది అను వాక్యంలో ఏ అలంకారము ఉంది ?

(4) చిటపట చినుకులు పటపట కురిసెను, ఇందులో ఏ అలంకారము ఉంది ?

(5) కావ్యానికి అలంకారం కలిగించేవి ఏవి ?

(6) 'హర్ష భాసుర సురభి' ఇందులో గల అలంకారం ఏది ?

XV. ఈ క్రింద పేర్కొన్న పదాలు ఆధారంగా చేసుకొని ప్రిన్సిపాల్‌తో సంభాషణ వ్రాయండి. 1 × 6 = 6

(ఎన్.సి.సి లో ప్రవేశం – కవాతు – ఆత్మవిశ్వాసం – ధన్యవాదలు.)

XVI. (అ) ఈ క్రింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి. 5 × 1 = 5

(1) 'అక్కడ' అన్నది ఏ భాషా భాగం ?

(2) 'వీడు అబద్ధాల పుట్ట' వాక్యంలో 'వీడు' ఏ భాషా భాగం ?

(3) విశేషణం అనగా నేమి ?

(4) క్రియ అంటే ఏమిటి ?

(5) 'రాణి తెలివిగల పిల్ల' వాక్యంలో 'రాణి' ఏ భాషా భాగం?

(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు అన్నింటికి ఒక వాక్యంలో సమాధానాలు వ్రాయండి. 5 × 1 = 5

(1) వాక్య దోషాలు ఎన్ని ?

(2) 'కుక్క అన్నం తిన్నాడు' వాక్యంలోని దోషాన్ని సరిచేయండి.

(3) 'హరిచ్చంద్రుడు' అనే మాటకు సరైన రూపం ఏమిటి ?

(4) 'భారతం' ను 'బారతం' గా పలకడంలో ఉన్న దోషాన్ని గుర్తించండి.

(5) 'పిల్లలు అల్లరి చేసినాడు' వాక్యంలో ఏ దోషం ఉన్నది ?